# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 10

సంపుటి: 58 సంచిక: 30

స్థాపితం: 1930

24-7-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి


## పార్టీలు పోయి కులాలు పైకి వస్తున్నాయి!

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పి సి సి అధ్యక్షుడు కాగలరన్న వార్త రాష్ట్ర కాంగ్రెసువర్గాలలో తీవ్రంగా వినవస్తున్నది. 80వ పడిలో పడిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాలలో చురుకుగానే



పాల్గొంటున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు కాకుండా అడ్డుకట్టవలసిందని కొందరు ప్రముఖ కాంగ్రెసు నాయకులు మొన్నటివారంలో కేంద్రపరిశ్రమల మంత్రి, ప్రస్తుత పిసిసి

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ కృతనిశ్చయులు వున్నారు.

శ్రీ వెంగళరావు దీనిని తీవ్రమైన విషయంగా పట్టించుకోలేదని, తనను సంప్రదించకుండా కొత్తగా పి. సి. సి అధ్యక్షుని నియామకం జరగదని ఆయన వారికి హామీ ఇచ్చారట. అయితే పి. సి. సి.లో త్వరలోనే మార్పులు సంభవమని శ్రీ వెంగళరావు అంగీకరించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెసు ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా ప్రతిపక్షాలు అధి

రెడ్డి- కమ్మ కులాలమధ్య, రాష్ట్రంలో రెండు అగ్రవర్గాల మధ్య ఘర్షణగా రూపుదిద్దుకునే పరిస్థితిని తెచ్చిపెడుతున్నది.

రాజకీయాలు తెరపైన, కులాలు తెర వెనుక వుండి కథనడిపే పాత పద్ధతికి భిన్నంగా ఇప్పుడు కులాలు తెరపైకి, రాజకీయాలు తెరమరుగుకు వెళ్లిపోయే కొత్త పరిస్థితులు తల ఎత్తుతున్నాయి. సిద్ధాంతాలు, ఆర్థిక విధానాలకోసమని రాజకీయాలకు అలవాటుపడినవారికి ఈ

ఏమౌతుందోనన్న ఆందోళనకూడా వ్యక్తం అవుతున్నది.

పల్నాడు ప్రాంతంలో కమ్మ-రెడ్డి కులాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరి

తీసుకోవడంలోని వైఫల్యాన్ని ప్రశ్నించడం ఒక రకంగా, శ్రీ శివప్రసాద్‌కు హోం మంత్రిత్వశాఖ ఇవ్వడం మరొక రకం. శ్రీ శివప్రసాద్‌పైనే కాంగ్రెసు నాయ

**మా హైదరాబాదు విలేఖరి**

స్థితులు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటనలతోపాటు నరసరావుపేట శాసనసభ్యుడు శ్రీ కోడెల శివప్రసాదరావును

కుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, జనతాపార్టీ నాయకుడు శ్రీ పి బాబుల్‌రెడ్డి తీవ్రంగా విమర్శనాస్త్రాలు గుప్పించడం

## బ్రహ్మానంద రెడ్డికి పి సి సి అధ్యక్షత?

కారంలోవున్న రాష్ట్రాలలో ప్రదేశ కాంగ్రెసు కమిటీల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఆశిస్తున్నట్టు శ్రీ జలగం తన అనుయాయులకు చెప్పారు.

కేంద్రంలో త్వరలో జరిగే మార్పులో వెంగళరావుకు ఇప్పటికంటె ప్రధానమైన శాఖ ఇవ్వనున్నట్లు చెప్తున్నారు. ఆయనకు హోం మంత్రిత్వ శాఖ ఇచ్చినా ఆశ్చర్యంలేదని, అప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆయన కట్టి పడగొట్టగలరని వారు

కొత్తపరిణామం అత్యంత ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇటువంటి అవాంఛనీయ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను, శాంతిభద్రతలను ఎటువంటి మలుపు తిప్పు

హోంమంత్రిగా వేయడం అగ్నికి ఆజ్యం పోసినట్టుయింది. క్రిమినల్ కేసులువున్న శ్రీ శివప్రసాద్, శ్రీ సి. శివారెడ్డి శ్రీ జె. ఆర్. పుష్పరాజ్‌లను మంత్రివర్గంలోకి

గమనార్హం.

ఇక మున్నెన్నడూ లేని విధంగా రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ఈసారి

—కొరవ 12 వ పేజీలో

## వెంగళరావుకు ప్రధానమైన శాఖ?

అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు హైదరాబాదు వచ్చినప్పుడు వేరుకున్నారు. ఈ విధంగా శ్రీ వెంగళరావు



వేదికనున్నవారిలో మాజీ పి సి సి అధ్యక్షుడు శ్రీ జి వెంకటస్వామి మాజీ

ధీమాగా వున్నారు. రాష్ట్రంలో కొందరు ఐ. ఏ. ఎస్; ఐ. పి. ఎస్. అధికారులు తెలుగుదేశం ప్రభుత్వానికి తాబేదారులుగా తయారయ్యారని ఆయన ఆగ్రహంగా వున్నారు. హోంమంత్రి అయితే వీరంతా నేరుగా ఆయన ఆధీనంలోకి వస్తారు. శ్రీ వెంగళరావుకు కనుక హోంశాఖ లభిస్తే పరిస్థితులు ఇప్పటివలె వుండవు.

ఇప్పటికే పరిస్థితులు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. రాష్ట్రంలో రెండు అగ్రకులాలమధ్య ఘర్షణలు చెలరేగే ప్రమాదం కనిపిస్తున్నది. గుంటూరు జిల్లా దేచవరం గ్రామంలో కమ్మ, రెడ్లమధ్య జరిగిన ఘర్షణ, అందులో రెడ్లు తీవ్రంగా నష్టపడడం ఆ ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి తీవ్ర ఆగ్రహం కలిగించింది. ఆయన దీనిని తీవ్రంగా తీసుకుని బాహాటంగా బహిరంగ సభలోనే శ్రీ రామారావు ప్రభుత్వాన్ని కమ్మకులానికి మేలుచేసే ప్రభుత్వంగా దుయ్యబడుతున్నారు. పదిరికుప్పం, కారంచేడు, నీరుకొండ గ్రామాలలో జరిగిన ఘటనలు హరిజనులపై దాడులు కాబట్టి బలహీనవర్గాలపై అగ్రవర్ణాల దాడిగా అందరూ ఖండించడం జరిగింది. అయితే దేచవరం గ్రామంలో జరిగిన సంఘటన ఇప్పుడు




# బోర్డుకుకూడా గతిలేని గూడూరు ఫైర్ సర్వీసు

ఎవరికీ పుట్టిన బిడ్డల్లా వెక్కి వెక్కి ఏడుస్తున్న సామెత గూడూరు ఫైర్ స్టేషను చూడగానే గుర్తువస్తుంది; 35 ఏళ్ల గతచరిత్ర-గూడూరు టౌనులో ఫైర్ సర్వీసు స్టేషన్ నెలకొల్పి ఇన్నేళ్ళు గడిచినా ఈ స్టేషనుకో ఎదుగూబొదుగు లేదు; దీనికి సరైన భవనమే లేదు. వందలు, వేలు స్టేషన్ అవసరంతో సిబ్బందితో సహజీవనం చేస్తుంటారు. ప్రతిరోజు గోల అయినా కట్టించరండి మహా ప్రభో అని ఫైర్ అధికారులు మొత్తు కుంటుంటే, బోర్డు భవనాల శాఖవారికి చీమకుట్టినట్టుకూడా వుండటంలేదట. వారి కేంద్రాన్ని ఎంత చులకనగా చూస్తున్నా రంటే-ఫైర్ స్టేషన్ అనేబోర్డు ఊడిపోయి సంవత్సరాలు గడిచినా ఆ ఊసే ఎత్తలేదట.

దాదాపు 19 మంది సిబ్బంది పని

> ఉండడానికి
> ఇల్లులేదు-
> చేయడానికి
> పనిలేదు!

చేస్తున్నారిక్కడ; వారికి కనీసస్థాయి సదుపాయాలుకూడాలేవు రాత్రిపగలు ఆఫీసు నంటిపెట్టుకుని పనిచేయాల్సిన ఉద్యోగం; అర్థరాత్రి పిలుపువచ్చినా పరుగులు పెట్టాల్సిన బాధ్యత; కానీ కేంద్రంలో వుండి పనిచేయటానికి తగిన వాతావరణమే లేదు.

వుంటేది ఒకటే ఒక ఫైరింజను. అది కలిపేదు. అది గుమ్మం పాడు వరకు రావాలి; అయ్యిందాకా రావాలి. 100 గ్రామాల పైనే వుంటాయి. మైళ్ళ గమ్యం ఉన్నాయి. అంత విస్తారమైన ప్రాంతానికి ఒక్క ఫైరింజనే ఎట్లా చాలుతుంది?

గూడూరు డివిజనులో ప్రతి సంవత్సరం సర్వసాధారణ్యవిలసితంగా తీర్చిదిద్దుతున్న రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి దృష్టికూడా దీనిపై పడలేదంటే, అగ్నిమాపక సిబ్బంది దురదృష్టంకాక ఏమౌతుంది చెప్పండి! *

# ఆత్మకూరుకు గ్రామ పంచాయతీయే పెద్ద 'పీడ'గా వుంది!

ఆత్మకూరు టౌను పరిశుభ్రత ఎక్కడైనా వెళ్ళారా? వెళ్ళకుంటే అదృష్టవంతులే! ముక్కుమూసుకుని తిరుగాడ ఊరా అది? ఛీ....ఛీ.... పంచాయతీ అధికారులు తినే జీతాలెట్లా అరుగుతున్నాయో గాని ఆత్మకూరును గలీజుకు, గబ్బుకు కేంద్రంగా తయారుచేసి పారేశారు.

ఒక్క బస్టాండు చూసినా చాలు-బొమెంత సుందర మురికిపట్టంగా తయారైందీ తెలుసుకోగలరు! బస్టాండు ప్రక్కనే పంచాయతీ ఆఫీసు: దానికి కొంచెం ఎడంగా మార్కెటింగ్ సొసైటీ భవనం; మధ్యలో తిప్పరు వెళ్ళేదారి, ఈ సన్నని సందు మూత్రవిసర్జనా కేంద్రంగా మారిపోయింది. దాటిపోడుగునా ఇదే తంతు. దగ్గరలోనే ఒక మంచినీళ్ళబావి వుంది. దానిలోకికూడా ఈ గలీజు చేరుతూంది. బస్టాండులో బస్సెక్కాలంటే ఈ మూత్రవిసర్జన ప్రదేశాన్ని తొక్కుకుంటూ వెళ్ళాల్సిందే! ముక్కు బద్దలైపోయే గబ్బుకంపు; కాళ్ళక్రింద చితచితలాడే బురద; ప్రయాణీకులకు ప్రాణం పోయినంత పనౌతూంది.

పంచాయతీ ఇ. ఒ. గారికి ఇటువంటి అల్పస్వల్ప విషయాలపై దృష్టిసారించరు అతని స్వగ్రామమూ ఇదే; కానీ జన్మభూమిపై ఇసుమంత అభిమానమూ లేదు, అర్జనపైనే ఆసక్తి అని అందరి ఆరోపణ; టౌను కంపుకట్టిపోతున్నా, రోడ్లు కొంకలకంటే హీనంగా తయారైనా పట్టించుకోరు; తిప్పమీదకువెళ్తే చుక్కనీరైనా అరకతుడుల అక్రమం చేస్తున్నారు. కొళాయిలున్నా నీళ్ళు వీధుల్లో రెండు వెంగడాలేదు

పంచాయతీపదవిచ్చే విధులేమైపోతున్నాయో కాని ఎక్కడా ఎర్ర పిగా కుప్పలు పెట్టికొట్టి కన్పడదు. పంచాయతీ సిబ్బంది ఎప్పుడుచూసినా ఆఫీసులో గోళ్ళుగిల్లుకుంటూ కూర్చొని వుంటున్నారు. సర్పంచ్ గిరిజనుడు; ఏరువాయిలేని అమాయకుడు; అధికారులది

> జిల్లా వార్తలు

ఆడింది ఆట, పాడింది పాట, టౌనులోని పంచాయతీ స్థలాలను అధికారులే దొంగదారిన అక్రమణదారులకు అప్పచెప్తున్నారు.

ఈ దౌర్భాగ్య స్థితినుంచి పంచాయతీని విముక్తం చేసేదెవరో? ఎప్పుడో, చెప్పగలిగినవారెవరు.

## మహమ్మదాపురం పిడోక్లు

కొత్తగైన హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. శంకరయ్యగారికి ఉపాధ్యాయులు-విద్యార్థులు కలసి ఘనంగా వీడ్కోలు సన్మానం జరిపారు. శ్రీ పి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు షేక్ అహమ్మద్‌బాషా, పి. శంకరయ్య ప్రసంగించగా; శ్రీ పి. సుబ్బిరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ సి.

—కొరవ 12 వ పేజీలో

# చిత్రహింసల నిలయం చినక్రాక పోలీసు స్టేషన్!

అమాయకులను చిత్రహింసల పాల్జేయటంలో చినక్రాక పోలీసులు తీకార్చు లఖిగమిస్తున్నారని అలజడిగా వుంది. కావలి పరిసర గ్రామాలలో నివసించే పాములవారి కుటుంబాలక్కడ దుర్మార్గాలకు అంతే వుండటంలేదట.

హనుమకొండపాలు, కప్పలపాలు, అన్నవరం, చింతంపాలెం, బ్రాహ్మణక్రాక, తాళ్ళపాలెం, కలిగిరి, గుత్తికొండ,

> మా కావలి
> విలేఖరి

తెల్లపాడు ప్రాంతంలో దాదాపు 300 మంది పాములవాళ్ళు నివసిస్తున్నారట. పందులను మేపడం వీరివృత్తి. కృషసాయం చేసుకుని బ్రతికేవారూ వున్నారు! స్త్రీలుమాత్రం సవరాలు కట్టి అమ్మకం చేస్తుంటారట. అందరూ పొట్టకోసం కష్టపడేవారే అనేవారు. ఏనుకముంతా ఎవరూలేని నివ్వహాయులు.

వీరు నివసించే గ్రామాలలో ఏ రైతూ వీరు కంపెని తెచ్చుకోలేరు; దొంగతనాలు చేస్తున్నట్లు అనిపించరంటేరు. అయితే చినక్రాక పోలీసులు మాత్రం వీరంతరూ దొంగలుగా, దోపిడీదారులుగా చిత్రిస్తున్నారు. చీటికి మాటికి వీరు, పాములవాళ్ళను స్టేషనుకు పిలిపిస్తారట. వారిమీద లేనిపోని నేరాలు బనాయిస్తున్నారట. చేయని నేరాలు చేసినట్లు ఒప్పుకోమని ఒత్తిడిచేస్తున్నారట. తాము చూపిన వ్యక్తులకు దొంగసొత్తు అమ్మినట్లు ఒప్పుకోమని నిర్బంధిస్తారట అందుకు వారు అంగీకరించకపోతే కటకటాల్లో తోయడం, చిత్రహింసలు పెట్టడం మామూలైపోయింది.

చిత్రహింసలు కూడా మాటల్లో చెప్పనలవికానంత దారుణంగా వుంటాయట అర్థరాత్రి అపరాత్రి కూడా పోలీసులు గుడిసెలలోకి దూసుకున్నారట

లోపలున్న ఆడామగలను అనభ్యకరంగా చూపిస్తూ, రోడ్లో ఈడ్చుకుంటూ తీసుకెళ్తారట. లోపలున్న చెంబు, తపేలా విసిరికొడ్తారట. తిండిగింజలుకూడా క్రింద పారబోస్తారట. ఆడవారినట్ల అత్యంత మొరటుగా, అనాగరికంగా వ్యవహరిస్తారట

స్టేషనుకు తీసుకపోయిన తర్వాత పరిస్థితి మరీ దారుణమంటారు. మోకాలితో కట్టి తలక్రిందులుగా వ్రేలాడదీసి చేతులు కాళ్ళపై కొడ్తారట. దెబ్బలకు తట్టుకోలేక స్పృహ తప్పిపోతే దించి, ముఖంమీద నీళ్ళు చల్లిస్తాని తెలివిరాగానే మళ్ళీ మొదలుపెట్టి లకటకలాలలోనుంచి కాళ్ళు చేతులు బయటకులాగి ఇనుపగొలుసులతో బంధించి లాఠీలతో కీళ్ళపై కొడ్తారట ఈ చిత్రహింసల ఫలితంగా కొందరికి కాళ్ళు చేతులు విరిగాయట. ఆడవారిని స్టేషనుకు తీసుకుని వచ్చి

—కొరవ 10 వ పేజీలో




# • ఉత్తరక్రియలు •



మా తల్లిగారు

## పాలిచర్ల బుజ్జమ్మ

19-7-87 తేదీ స్వర్గస్థురాలైనది.

ఆమె ఉత్తరక్రియలు

28-7-87 తేదీ మంగళవారం నిలుపు

29-7-87 తేదీ బుధవారం ఎత్తురేవు

కోవూరులో తాలూకాఫీసువద్ద మా స్వగృహమున జరుగును.

పాలిచర్ల రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి-కుమారులు

## నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

[illegible] గ్రామ పారిశుధ్యం [illegible]

[illegible]

ఎస్. పి. గారూ ఇది నిజమా?

### ఇరకం దీవుల్లో రాజకీయ అగ్ని

[illegible] ఇరకం దీవుల్లో తెలుగు నాయకులు రాజకీయాగ్నిని రగిలించారు. [illegible]

[illegible] మూఢ నమ్మకాలు, అవిద్య, అజ్ఞానం, అనాగరికత, దుర్భర దారిద్ర్యం, రోగాలు [illegible] జీవితం గడిపే ఈ [illegible] సహకార ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేశారనే కక్ష పెట్టుకొని, [illegible] దేశం నాయకులు పోలీసుల అండతో ఈ దీవుల్లో చిచ్చుపెట్టారట. అది రాజుకొని రాజుకొని పెద్దదై హత్యలవరకు పోయింది.

పోలీసు ఉన్నతాధికారులైనా ఈ గ్రామాలకు శాంతిని ప్రసాదించకూడదా!

## ఉత్తరక్రియలు



నా సోదరుడు

**కేతిరెడ్డి మధుసూదనరెడ్డి B. E.,**

(E. C. I. L., HYDERABAD.)

18-7-87 తేది శనివారం పరమపదించారు.

ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

29-7-87 తేది బుధవారం తార్నాక, సికింద్రాబాదులోని మా స్వగృహమున జరుగును.

కాన తెలియజేయడమైనది.

**కేతిరెడ్డి రాధాకృష్ణారెడ్డి,**

పార్టనర్: హోటల్ అజంత, స్వాతి రెస్టారెంట్, నెల్లూరు.

సోదరీమణులు;

కొరెంపూడి కామేశ్వరమ్మ, డా. జి. సుదర్శన M. D.,

డాక్టరు వేణుగోపాలరెడ్డి M. B., B. S.,

జి. సూర్యనారాయణరెడ్డి, B. E., M. B. A.

బావగార్లు.


**FESTIVAL SEASON OFFER :**

**T.C. PANT for Rs. 68/- onwards**

**AT FASHION WEAR**

(A House of Fashions)

Near Ashok Hotel : : Trunk Road, Nellore

Also: ZODIAC, MAFATLAL, D. P. SHIRTS T. C. PANTS, & SALWAR SETS, NIGHTEES.



త్వరలో ప్రారంభం

★

**కిన్నెర రెస్టారెంట్ ఏ.సి.**

( వెజిటేరియన్ అండ్ నాన్-వెజిటేరియన్ )

హోటల్ చిన్ని ఇంటర్నేషనల్ ఆవరణం

శ్రీనివాసమహల్ దగ్గర - నెల్లూరు.


## శుభాకాంక్షలు





నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మెన్గా

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారు**

బ్యాంకు డైరెక్టరుగా

**శ్రీ నల్లపరెడ్డి జగన్ మోహన్ రెడ్డిగారు**

ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఎంపికజేసిన ప్రియతమ ముఖ్యమంత్రి

**శ్రీ నందమూరి తారకరామారావు గారికి**

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి

**శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారికి**

వీరి విజయానికి కృషిచేసిన రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి గారికి జిల్లాపరిషత్ ఛైర్మెన్ శ్రీ డేగా నారసింహారెడ్డిగారికి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డిగారికి, శాసనసభ్యులకు తెలుగుదేశం కార్యకర్తలకు మా అభినందనలు.



గుండ్లపల్లి శ్రీధరరావు

ఇట్లు,

అల్లంపాటి పెద్దవెంకటసుబ్బయ్య,
పసుపులేటి శంకరయ్య

పాలూరు బాలసుబ్రహ్మణ్యం
వై. మధుసూదనరావు
(వీడియోవిజన్-నెల్లూరు)



పాలూరు రాధాకృష్ణయ్య
అధ్యక్షులు, నెల్లూరుజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం.

## పినాకినీతీరం (2వ పేజి తరువాయి)

...చంద్రశేఖరరెడ్డి గారి చంద్రశేఖరరెడ్డి అభిమానులకు అంతటి మాట తప్పని మనిషిగా నా భావం.

శ్రీనివాసులురెడ్డి పురోగతికి చంద్రశేఖరరెడ్డి అడ్డుపడినారా, చంద్రశేఖరరెడ్డి పురోగతికి శ్రీనివాసులురెడ్డి వల్ల భంగపాటు కలిగిందా తెలిపికోవాలి! 1972 ఎన్నికల్లో శ్రీనివాసులురెడ్డి పైకి ఒక్కటిగా విరుద్ధం. ఆ ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గానికి అనాటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వ్యక్తిగత కారణం అను కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు; వేణురెడ్డి రామచంద్రారెడ్డి వెనక తప్పించుకోవడానికి చంద్రశేఖరరెడ్డిగారు ముందు కారణాలు అభ్యర్థిత్వాన్ని సమర్థించారు, కారణాలను గెలిపిస్తే ఎం. సి. కి ఎం. ఎల్. సి. ఇప్పించవచ్చునా, మంచి భవిష్యత్తు వుందగలవనే ఆశతో చూసారు పి. వి. కాని తమ్ముడు శ్రీనివాసులురెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా తయారయ్యారు. చంద్రశేఖరరెడ్డి ముఖ్యమంత్రికి ఇచ్చినమాటను తప్పి, తన భవిష్యత్తుకు కాలదన్నుకొని తమ్ముణ్ణి బల పరచి గెలిపించారు. అన్నదమ్ముల రాజకీయ భవిష్యత్తుకు కీలకమైన ఎన్నికగా పరిణమించింది 1972 ఎన్నిక. అప్పుడు చెక్కించే ఎవరి భవిష్యత్తుకు ఎవరు అడ్డు తగిలారో?

శ్రీనివాసులురెడ్డి కాలేజీనుండి వచ్చి నప్పటినుండి పదవుల విషయంలో ఆసాధ్యులే! 1967 లోనే గూడూరు సీటు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు; సిద్ధయ్యనాయుడికి వచ్చింది: "80 ఏళ్ల మహోజ్వల చరిత్ర గలిగిన మహాసంస్థ కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధయ్యనాయుడుగారిని మంచి మెజారిటీతో గెలిపించండి" అంటూ కోట సమితి అధ్యక్షుడుగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అప్పుడు అ శ్రీనివాసులరెడ్డి కాంగ్రెస్ ను ఉల్లంఘించారు. 1972 లో కాంగ్రెస్ పై తిరుగుబాటు 1978 లో అను వెంకటగిరిలో కాంగ్రెస్ అభ్యర్థియై గూడూరులో స్వతంత్ర అభ్యర్థిని పెట్టి కాంగ్రెస్ ను వెన్నుపోటు పొడిచారు కాంగ్రెస్ మంత్రిత్వంపోయిన తర్వాత - కాబట్టి కాబట్టి, రాగల పరిణామాలను పసిగట్టి, ముందుగానే తెలుగుదేశం జండా ఎగురవేశారు! తెలుగుదేశం రామారావుమీదగూడా తిరగబడ్డి కాంగ్రెస్‌లో చేరబోతారనే జనార్దనరెడ్డి అంటే విశ్వాసం అనిపిస్తుందిగాని, అంత వంకరటింకర రాజకీయ జీవితం గల శ్రీనివాసులురెడ్డి అవసరమైనపుడు మరొక మలుపు తిరిగినా ఆశ్చర్యం ఏముంది? ఇక్కడ చర్చనీయాంశం శ్రీనివాసులురెడ్డి అవకాశవాదం; అన్నదమ్ముల్లో ఎవరి పురోభివృద్ధికి ఎవరు అడ్డు అయినారనేదే: రాజేంద్రకుమార్‌రెడ్డికి కూడా ఇప్పుడు వివరపడిపుంటుంది.

ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డికి రాజకీయ జీవితం ప్రసాదించింది నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అంటారు రాజేంద్రకుమారరెడ్డి. గూడూరు రాజకీయాలలో అంతే ఎవరో ఒకరి కోర్టులో వుండాలి - నేదురుమల్లివారి కోర్టులో కాకుంటే నల్లపరెడ్డివారి కోర్టులో. ఇక్కడ మరీ ఇక్కడ. నల్లపరెడ్డిగారికోర్టులో ఆ విధంగా పడిన బంతే ఎల్లసిరి! నేదురుమల్లివారు మోదేయు రూ పి. కె. నల్లపరెడ్డివారు ముంకెలతో అందుకున్న 'సిరి' ఎల్లసిరి!

'అన్న'తో చెప్పి అనంతాల్లో వీధులు తగులబెట్టించగలిగిన మంత్రి; అను కున్న ప్రతిపని ఇష్టానుసారం చేయించుకోగలిగిన మంత్రి ధ్యాంక్ అధ్యక్షత విషయంలో మాత్రం విఫలుడైనాడంటే నమ్ముతుంటారా? మేనల్లుడికోసం అన్నదమ్ములు ఏకీభవించారనడం అవేకతీయమైతే ఎల్లసిరిని గెలగడానికి ఏకమైనారనుంటే అవేకంగులేదు, కాని నెల్లూరులో అనుకున్నదిమాత్రం మేనల్లుడికోసం అడిన డ్రామా అది! హైదరాబాదులో వేరొక విధంగా అనుకొన్నారేమో రాజేంద్రకుమార్‌రెడ్డికి తెలియాలి!

### ఎల్లసిరి గిరిదాటుడట!


ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి పార్టీగిరి దాటడట; శ్రీనివాసులురెడ్డినికాదనిపోడట. అగాధంగంతలిగిన కేంద్రంలోవున్న అగ్రశ్రేణి అవేశం తర్వాత వుంటేట్టుగాలి ఎల్లసిరి ఈ నిర్ణయం నిజమైతే పార్టీ ఏదైనా ఆని అతని వైఖరి సరైనదని చెప్పాలి. ఎల్లసిరి పార్టీనుండి పోయి స్వతంత్రంగా చేయగలిగింది ఏమీ లేదనుకోండి!

రెండు జిల్లా పదవులు చేతికంది నట్టుంది జారిపోయినా, అంత ఒకవైపది విజయైనదికాకపోయినా, జిల్లా తరపే ఒకటి అనకొకి దక్కం కాలదన్ను సంటారు. దీనితో మంత్రి శ్రీనివాసులురెడ్డి గారి చాణక్యం విజయవంతమైనట్లేనను కోవాలి!

ధ్యాంక్ ఎన్నికలో తెలుగుదేశంలోని అసంతృప్తి తీవ్రమైన పెద్దకొడుకులు కాంగ్రెస్‌వారిని తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ఎట్లా వాడుకోడానికి ప్రయత్నించారో విన్నపుడు ఆశ్చర్యం కలుగుతుంది. తెలుగుదేశంలోని అసంతృప్తి అభ్యర్థులు ముగ్గురు ఇందులో ఒకరి తరఫున ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడే బేరసారాలు సాగించాడట; ఇంకో కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. చంద్రశేఖరరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామన్నాడట; ఇంకో అభ్యర్థి మరో మాజీకాంగ్రెస్ ఎం ఎల్. ఎ వద్దకుపోయి మీరు మాను కొని వన్ను బలపరచండి అని అభ్యర్థించాడట. ఈ సిగ్గుమాలినతనికి కాంగ్రెస్ పూనుకోలేదనుకోండి! కాంగ్రెస్‌వారు ఇ ప్రత్యర్థుల ఇటువంటి ప్రయత్నాలకు ఎందుకు అస్కారం కల్పిస్తారో దురదృష్టం!

నెల్లూరు

---




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.

National నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.


---

## నెల్లూరు సంగతులు

(4 వ పేజి తరువాయి)

రమణ శిబిర నిర్వహణకు సహకారమందించిందట; శ్రీ జె. వి. రెడ్డి శిబిర ప్రారంభోత్సవం చేశారు; సర్పంచ్ శ్రీ కె. సురేష్‌రెడ్డి అన్నీ వసతులూ కల్పించారు. వీరందరికి కృతజ్ఞతలు చెప్తూ, అహ్వాన పత్రికలలో పేరు వేయించుకొని గైర్‌హాజరైన బిఎంఎ సభ్యుల పట్ల నిస్పూరం వ్యక్తంచేస్తున్నారు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ అరుమూరు సుధాకరరెడ్డి.

### వర్క్‌షాపు ఉద్యోగులు

వర్క్‌షాపులలో పనిచేసే ఉద్యోగులంతా ఒకసంఘం పెట్టుకున్నారు. ఈ సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ టి. కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా కె. పురుషోత్తం. ఎం. కె. మునీర్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా వి. రవీంద్ర, ఉపకార్యదర్శులుగా ఎం. కె. అక్రమ్, పి. జిలానిభాషా, కోశాధికారిగా టి. బాలమునిఎన్నికైనారు.

## సందేశం

### శుభకార్యములు పనికిరాదు

ఉగ్రహౌర్యమి జరుగుతున్నది ఏలా హాదికర కార్యములు తనికిరాదు పున్నమి కార్తె జరుగుతున్నది.

### జూలై తిథులు

24 శుక్ర చతుర్దశి రా. 10-24 గం.ల.
25 శని అమావాస్య రా. 12-23 ,,
26 ఆదిత్రావణ శుక్ల పాడ్యమి
రా. 2-24 గం వ.
27 సోమ విదియ తె 4-15 ,,
28 మంగళ తదియ పూర్తి
29 బుధ చతుర్థి ఉ 5-45 గం.ల
30 గురు పంచమి ఉ 6-57 ,,

—స్వయంపాకుల శ్రీనివాసులు

